విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 01 సెప్టెంబరు 2024 8 పేజీలు

ముసురు

- జిల్లాకు మోస్తరు నుంచి భారీ వర్షం
- బురదమయమైన శివారు ప్రాంత కాలనీలు
- మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఆదేశాలు
- తీరప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు
- వాగులు, వంకల్లోకి చేరుతున్న వర్షపునీరు
- నేడు, రేపు జిల్లాకు వర్ష సూచన
- అప్రమత్తమైన అధికార యంత్రాంగం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు నుంచి భారీగా వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం రాత్రి నుంచి జిల్లా కేంద్రమైన ఒంగోలుతో పాటు జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. చిన్నచిన్న కాలువలు చెరువులకు ఎగువ నుంచి వర్షపునీరు వచ్చి చేరుతుంది. జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు ఇప్పటికే శివారు ప్రాంతాల కాలనీల్లోకి వరదనీరు చేరడంతో అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. వాతావరణశాఖ అధికారుల హెచ్చరికలతో జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. శనివారం కొత్తపట్నం, మోటుమాల, గుండంమాల తదితర తీరప్రాంత గ్రామాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్థానికంగా ఉన్న షెల్టర్లను పరిశీలించారు. స్థానిక మత్స్యకారులతో సమావేశం అయ్యారు. లోతట్టు ప్రాంతాలవారు సురక్షిత ప్రాంతాలకు రావాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి అధికారులను అప్రమత్తం చేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు కంట్రోల్ రూంకు తెలియజేయాలని ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, పోలీసు, ఆర్అండ్‌బి, పంచాయితీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో అవసరమైనచోట ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఒంగోలులోని శివారు ప్రాంతాల కాలనీలను స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మేయర్ గంగాడ సుజాతతో కలిసి కాలనీని పరిశీలించారు. వర్షపునీరు ఎక్కడా నిల్వ ఉండకుండా కాలువల ద్వారా ఎగువ ప్రాంతానికి వెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శనివారం రాత్రికి తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అవసరమున్న చోట పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి మిగతా 2 లో ...

అత్యవసరం అయితేనే ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావాలి

- విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలి
- మంత్రి గొట్టిపాటి రవి కుమార్

విశాలాంధ్ర - అద్దంకి : ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ప్రమాదాల నివారణపై అధికారులు దృష్టి సారించాలన్నారు. రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు కూడా అవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని కోరారు. విద్యుత్ తీగలు తెగిపడినా, కిందకు జారిన వెంటనే సమీప అధికారులకు సమాచారం అందించాలని, తాకడం, పక్కకు నెట్టడం లాంటి పనులు చేయవద్దని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపైనా అధికారులు తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని, అలసత్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. భారీ వర్షాలు, తుఫానుల సమయంలో విద్యుత్ శాఖ అధికారులపైనే ఉన్నత బాధ్యత ఉంటుందని, దానికి అనుగుణంగా పని చేయాలని అన్నారు. సీఎంతో టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడిన మంత్రి బాపట్ల జిల్లాలో పరిస్థితిని వివరించారు...సీఎం చేసిన పలు సూచనలతో బాపట్ల జిల్లా కలెక్టర్‌ను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలను తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న పెన్షన్ల పంపిణీపైనా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. పింఛన్ల పంపిణీ విషయంలో సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, వచ్చే రెండు మూడు రోజుల్లో సచివాలయ ఉద్యోగులు పింఛన్ల పంపిణీ పూర్తి చెయ్యవచ్చన్నారు.

అధికార యంత్రాంగం అప్రమత్తం

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లావ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు కురుస్తున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. శనివారం ఆమె కొత్తపట్నం మండలంలో పర్యటించారు. స్థానిక పరిస్థితిని, మోటుమాల, కె.పల్లెపాలెం గ్రామాల్లోని తుఫాను షెల్టర్ కేంద్రాలను పరిశీలించారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాలలోని ప్రజలకు పునరావాసం కల్పించేలా తుఫాను షెల్టరు కేంద్రాలను శుభ్రం చేసి జనరేటర్లను అందుబాటులో పెట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక చేసినందున జిల్లా యంత్రాంగం కూడా అప్రమత్తంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ. సుబ్బారెడ్డి, ఎం.పి.డి.ఓ. సుజాత, తహశీల్దార్ మధుసూదన్, ఇతర అధికారులు ఉన్నారు.

కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ :-

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక కంట్రోల్ రూము శనివారం ఏర్పాటు చేశారు. సోమవారం వరకు ఇది అందుబాటులో ఉంటుంది. రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, మత్స్య, ఆర్ అండ్ బి, విద్యుత్, పశుసంవర్ధక, వైద్య శాఖల ఉద్యోగులు ఇందులో పనిచేస్తారు. వర్షాల వల్ల ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ప్రజలు 1077 టోల్ ఫ్రీ నెంబరుకు తెలియజేయవచ్చని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ తెలిపారు.

లోతట్టు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర - బాపట్ల : భారీ వర్షాల హెచ్చరికలతో జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. తుపాను హెచ్చరికలతో జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తుండడంతో జిల్లా కలెక్టర్ శనివారం లోతట్టు ప్రాంతాలలో పర్యటించారు. బాపట్ల పట్టణం శారదాపురికాలనీ, శాంతినగర్ లలో గృహాలు నీట మునగడంతో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ, జిల్లా కలెక్టర్ వెంకట మురళి కలిసి పరిశీలించారు. వర్షపనీరు కాలనీలో మిగతా 2 లో ...

బాలుర వసతి గృహాన్ని మంత్రి తనిఖీ

విశాలాంధ్ర-చీమకుర్తి : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి శనివారం ఉదయం చీమకుర్తిలోని ఎస్.సి బాయ్స్ వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసి, వసతి గృహంలో పిల్ల లకు కల్పిస్తున్న వసతులను, స్టోర్ గదిని, వంట గదిని, ఆహార తయా రీకి వినియోగించే పదార్ధాలు, ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం, భోజనం అందించాలని మంత్రి, సిబ్బందిని ఆదేశించారు. నిల్వ ఉన్న ఆహార పదార్దాలను ఎటి పరిస్థితులలోనూ విద్యార్థులకు వడ్డించవద్దన్నారు. విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసకున్నారు. వార్డన్ లేకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహంలో పారిశుధ్య ఏర్పాట్లను, మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సంధర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో వసతి గృహాల్లో అతిసార రావడం, వ్యాధులు రావడం చూస్తావు న్నాం. హెల్త్ కార్డ్ సిస్టమ్‌ను తీసుకొనివచ్చి వసతి గృహాల్లో వున్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులు సమస్యలు ఏమి చెప్పలేదన్నారు. కానీ చిన్న చిన్న సమస్యలు తాను గమనించానని వాటిని పరిష్కారించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. సిబ్బంది టైం కి రాలేదని వారిపై చర్యలు తీసుకోమని అధికారులకు ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. మంత్రి వెంట సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు లక్ష్మా నాయక్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతం చేయండి

మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, జలవనరుల అధికారులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు. అత్యవసరం అయితే తప్పించి ఎవరూ బయటకు రావొద్దు జలమయమైన మిగతా 2 లో ...

ముసురు

(మొదటిపేజీ తరువాయి)

భోజన సదుపాయాలు కల్పించాలన్నారు. ఒంగోలుతో పాటు దర్శి, గిద్దలూరు, యర్రగొండపాలెం, కనిగిరి, కొండెపి అన్ని నియోజకవర్గాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షపాతం శనివారం నమోదైంది. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మరోపక్క వర్షాన్ని సైతం లెక్కచేయకుండా శనివారం ఉదయం వృద్ధులకు, వితంతువులకు అధికార యంత్రాంగం పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వర్షంలో తడుస్తు పాల్గొన్నారు. వృద్ధులకు పెన్షన్లు అందజేసి వారి కళ్లల్లో ఆనందాన్ని చూశామన్నారు. మరోపక్క భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాలు, ఈదురు గాలులకు ఎక్కడా కరెంటుకు అంతరాయం లేకుండా చూడాలని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు జిల్లాలో ఖరీఫ్ సాగుకు సానుకూలంగా వాతావరణం మారింది. గత రెండేళ్లుగా జిల్లాలో వర్షాలు సక్రమంగా లేక వ్యవసాయరంగం కుదేలు అవుతున్న నేపథ్యంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఖరీఫ్ సాగుకు సానుకూలంగా ఉండవచ్చని రైతులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని ఆరుతడి పంటలకు నీరిస్తామని చెప్పిన నేపథ్యంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు అన్ని రకాల పంటలు సాగు చేసుకునేందుకు అనుకూలంగా ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతం చేయండి

లోతట్టు ప్రాంతాల్లో రోడ్డు,రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బంది పడకుండా రెవెన్యూ, యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈదురుగాలులకు విద్యుత్ తీగలు తెగిపడిన చోట్ల తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. వర్షాలకు ఉధృ తంగా ప్రవహించే వాగుల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా చూడాలని అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. పలు చోట్ల విష జ్వరాలు ప్రబలిన నేపథ్యంలో మున్సిపల్ సిబ్బంది అలర్ట్ గా ఉండాలని, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలని ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేపట్టాలన్నారు. అలాగే ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో చెరువులు నిండుతాయి అలాంటి చోట్ల నీటిపారుదల శాఖ అధికారులు చెరువులను నిత్యం పర్యవేక్షించి అవసరమైతే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే పెన్షన్ పంపిణీ సమయంలో ఎటువంటి ప్రమాదాలకు గురవకుండా రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని,భారీ వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో పాఠశాలలకు శెలవు ప్రకటించాలని విద్యాశాఖ అధికారులను కోరారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేయడంతో పాటు ఇప్పటికే సముద్రంలో వేటకు వెళ్లినవారు జాగ్రత్తగా తీరం చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ సంబంధిత అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు.

లోతట్టు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలన

నిలిచి గృహాలలోకి ప్రవేశించడంతో మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. సిసిరోడ్డును మధ్యలో కట్ చేసి దిగువ ప్రాంతాలకు వర్షపు నీరు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ఆ కాలనీలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ప్రజలను పరామర్శించారు. ఏ సమస్య వచ్చినా తక్షణమే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల కోసం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట బాపట్ల ఆర్డీఓ జి. రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

మూలగుంటపాడులో పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-సింగరాయకొండ : మూలగుంటపాడు గ్రామ పంచాయతీ ఎన్ టి ఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశం జిల్లా టిడిపి న్యాయ విభాగం అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసుల నాయుడు బూత్ కన్వీనర్ నరాల సుధాకర రావు మరియు సచివాలయం అధికారులు మహేష్ బాబు, ప్రవల్లిక, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన బాలిక మద్దెల లావణ్య జ్యోతి కి నెలకు 15,000 వేల రూపాయలు పెన్షన్ అందించటం జరిగింది. మరియు జి.టి సి కాలనీ, అమరావతి రోడ్ మరియు గాంధీ రోడ్ లో వృద్ధులకు, వితంతువులకు 4000 రూపాయలు మరియు వికలాంగులకు 6000 రూపాయలు వారి ఇంటి వద్దనే పెన్షన్ ఇవ్వటం జరిగినది.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని ఉన్న గ్రామాలలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని వారి చేతుల మీదుగా అవ్వ తాతలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ వృద్ధులు,వితంతువులు, వికలాంగులకు, వరం లాంటిదని ఆయన అన్నారు. అలానే దేశ చరిత్రలో 31వ తేదీ పెన్షన్ పంపిణీ చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చరిత్ర సృష్టించారన్నారు.అలానే ఎన్నికల హామీని అమలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి పెన్షన్ దారులు రుణపడి ఉంటారని వారు అన్నారు. అలానే వృద్ధులకు ఒకటవ తేదీ ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందే సామాజిక పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే ఉగ్ర అన్నారు.

అలానే అవ్వ తాతలను ఆదుకునేందుకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక పెన్షన్లను పెద్ద మొత్తంలో పెంచి అందజేస్తున్నారని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య,ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, దీవిరెడ్డి రఘునాథ్ కాశిరెడ్డి, గంటా శ్రీనివాసులరెడ్డి(రైల్వే కాంట్రాక్టర్). బెంగళూరు), రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వ రంగసాయి యాదవ్, ఆర్.టి.ఆర్,చావలి వెంకటే శ్వర్లు,గంగిరెడ్డి రమేష్ రెడ్డి,బ్రహ్మంగౌడ్,గాయం రామిరెడ్డి,కందుల వెంకట సుబ్బారెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య,సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, కోటపాటి శేషయ్య,మాజీ విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ కూడలి దశరథ అరుణ,కూడలి రోశయ్య, గాయం కృష్ణారెడ్డి,తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి,బాల నారాయణ యాదవ్,పెంచికల రామకృష్ణ,బలసాని కోటయ్య, యలనాటి చిన్న కోటయ్య, మాసేపోగు ఎర్రయ్య,దేవిరెడ్డి రాజా రామిరెడ్డి,సర్పంచ్ మల్లెల తిరుపతయ్య,దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి,మరియు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్‌తో టొయోటా కిర్లోస్కర్ మోటర్ భాగస్వామ్యం

విశాలాంధ్ర-ఒంగోలు : వినూత్న పరిష్కారాల ద్వారా వినియోగదారుల అనుభవాలను మెరుగుపరచడంతో పాటుగా కారు యాజమాన్య అనుభవాలను క్రమబద్ధీకరించాలనే తమ నిరంతర ప్రయత్నంలో భాగంగా టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) వినియోగదారులకు సమగ్రమైన వాహన ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించటం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకుంది. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటిగా, టయోటా కిర్లోస్కర్ మోటర్తో భాగస్వామ్యం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. మా డిజిటలైజ్డ్ లోన్ విధానాలు అత్యంత సులభంగా కొత్త టొయోటా వాహనాన్ని కొనుగోలు చేయాలనుకునే కస్టమర్లను అనుమతిస్తాయని అన్నారు. కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం, టొయోటా వాహనాలను గతంలో కంటే మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకురావడానికి ఆకర్షణీయమైన పరిష్కారాలను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం అన్నారు. దీనిలో భాగంగా వ్యక్తిగత వినియోగం కోసం కొనుగోలు చేసిన ఏదైనా టొయోటా వాహనాల ఆన్-రోడ్ ధరపై 90 శాతం వరకు ఫైనాన్సింగ్ను అందించనున్నారు. అలాగే యూనియన్ వెహికల్ స్కీమ్ కింద సంవత్సరానికి 8.80 శాతం నుండి ప్రారంభమయ్యే ప్రస్తుత వడ్డీ రేట్లతో 84 నెలల వరకు సౌకర్యవంతమైన ఈఎంఐ సదుపాయాలను వినియోగించుకోవచ్చు.

సంక్షోభాలకు పరిష్కారం సోషలిజం

విశాలాంధ్ర-పామూరు : సంక్షోభంలో ఉన్న అమెరికా యుద్ధాలను ప్రోత్సహిస్తూ స్వార్థ ప్రయోజనం కోసం కలిగించే యుద్ధాలు వలన విసుగు చెందుతున్నాయని, అందుకోసమే రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధాలు అని సిపిఎం రాష్ట్ర కంట్రోల్ చైర్మన్ జాల అంజయ్య అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్‌లో పామూరు, సి ఎస్ పురం మండలాల విస్తృత సమావేశం జరిగింది.ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాల అంజయ్య మాట్లాడుతూ సంక్షోపాలకు పరిష్కారం సోషలిజమే అన్నారు. చైనా వామపక్ష దేశాలు అభివృద్ధి వైపు దూసుకెళుతున్నాయి ఆ వైపుగా కమ్యూనిస్టులు పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ జిల్లాలో వ్యాధులు ప్రబలుతున్నాయని, వైరస్ జ్వరాల నుండి ప్రజలను కాపాడాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో డాక్టర్లు, మందులు కొర త లేకుండా చేసి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాలన్నారు. దోమల నివారణ కొరకు చర్యలు చేపట్టాలని హనీఫ్ డిమాండ్ చేశారు. సమావేశానికి సిఎస్పురం మండల కార్యదర్శి హెూస వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం, రాజ్యలక్ష్మి, భానుమతి, మదారమ్మ, కే శంకర్, అల్లాబక్ష, సిహెచ్ వెంకటేశ్వర్లు, వై వీరనారాయణ, మహపేరా,జి జయ, పి రామయ్య పాల్గొన్నారు.

వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగుల పట్ల వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ, ఎస్సై వై నాగరాజు అన్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. శనివారం సాయంత్రం అద్దంకి దర్శి ప్రధాన రహదారిలో వేంపాడు ,ముళ్ళమూరు గ్రామాల మధ్యగల చిలక లేరు వాగు పొంగిపొర్లుతుండడంతో వాహన దారులను అప్రమత్తం చేశారు. ఎవరు కూడా వాగు పొంగే పొర్లు సమయంలో వాహనదారులు వాహనాలను దించరాదన్నారు. నిర్లక్ష్యంగా ఎవరైనా ప్రాణం మీదికి కొని తెచ్చుకోవద్దన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అధికారులకు చేరవేయాలి అన్నారు. గ్రామాల్లో ఆస్తి నష్టం, ప్రాణం నష్టం సంభవిస్తే అలాంటి సమాచారాన్ని వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. తుఫాను తీరం దాటే సమయంలో ఈదురు గాలులు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

వ్యవసాయాన్ని అభివృద్ధిలో కేంద్ర,ప్రభుత్వాలు విఫలం

విశాలాంధ్ర-పామూరు : ప్రపంచంలో అమెరికా లాంటి పెట్టుబడి దారి దేశాలు యుద్ధాలను కావాలని కోరుకుంటున్నాయని, కమ్యూనిస్టు దేశాలు యుద్ధాలు వద్దు, వ్యవసాయం , దేశ అభివృద్ధి కావాలని కోరుకుంటున్నాయని సిపిఎం రాష్ట్ర కంట్రోల్ చైర్మెన్ జాలా అంజయ్య అన్నారు. శనివారం పామూరు , సిఎస్పురం మండలాల సిపిఎం కార్యకర్తల శిక్షణ తరగతులు ఊసా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినవి. ఈ సందర్భంగా జాలా అంజయ్య మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థలో భారతదేశం ఆర్థిక సంక్షోభంలో కూరాకపోయిందని అన్నారు. అవినీతి పాలన పెరిగిందని, పేదలకు దక్కవలసిన సంపద ధనవంతులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. చైనా వామపక్ష దేశాలు అభివృద్ధి వైపు దూసుకెళుతున్నాయన్నారు. ప్రజా సమస్యల కోసం సిపిఎం కార్యకర్తలు, కమ్యూనిస్టులు పోరాడాలని పిలుపునిచ్చారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం, రెండు మండలాల కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు. రాజ్యలక్ష్మి ,భానుమతి, మదారమ్మ ,కే శంకర్ ,అల్లాబక్ష, సిహెచ్ వెంకటేశ్వర్లు ,వై వీరనారాయణ , షేక్ మహపేరా, జయరావు,రామయ్య పాల్గొన్నారు.

టీడీపీ యాప్‌తో

సేవలు విస్తృత పరచాలి:ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను మన టిడిపి యాప్ ద్వారా ప్రజలకు విస్తృతంగా తెలియపరచాలని కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం కనిగిరి లోని అమరావతి గ్రాండ్ లో పామూరు టిడిపి యాప్ సభ్యుల ను అభినందిస్తూ మంత్రి నారా లోకేష్ బాబు పంపిన ప్రసంశపత్రాలను ఉగ్ర నరసింహ రెడ్డి చేతల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య. బిల్డర్ పువ్వాడ వెంకటేశ్వర్లు, షేక్ కాజా రహమతుల్లా, కమ్మ బాలకృష్ణ,గద్దె వెంకటేశ్వర్లు, పత్తు మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మండలంలోని టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది జోరు వర్షం పడుతున్నప్పటికీ ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ ఒంగోలు పార్లమెంట్ పార్టీ యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులతో ఎంత లోటు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం 1వ తేది సెలవు కావడంతో దాని ముందు రోజు 31వ తేది పింఛన్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. మండల కేంద్రమైన సీఎస్‌పురం పెన్షన్ల కార్యక్రమంలో మండల నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, బొబ్బూరి రమేష్, వెంకటేశ్వర్లు, కోవిలంపాడు పంచాయితీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా, కోవిలంపాడు టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ నాయబ్‌రసూల్, షేక్ రజ్జబ్‌బాషా, పాలపర్తి నారాయణరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడే కరాటే ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-ఒంగోలు : సెప్టెంబర్ ఒకటో తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఒంగోలు మహాలక్ష్మి కళ్యాణమండపంలో జరుగుతున్నా సందర్భంగా ముఖ్య అతిథులుగా కియో ఆల్ ఇండియా జాయింట్ జనరల్ సెక్రెటరీ కీర్తన్ కొండ్రు మరియు స్టేట్ ఎస్ కే డి ఎ ప్ ప్రెసిడెంట్ డాక్టర్ కె. ఎం. ఎల్. శాస్త్రి మరియు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ప్రకాశం జిల్లా కరాటే అసోసియేషన్ చైర్మన్ మరియు గిద్దలూరు ఎమ్మెల్యే ఎం. అశోక్ రెడ్డి తో పాటు నగర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ పోటీలకు కర్ణాటక,మహారాష్ట్ర,తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొన్నున్నారు. ఈ పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కరాటే మాస్టర్ నల్లూరి మోహన్‌రావు తెలిపారు.

ఇంటింటికీ వెళ్ళిన పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తుంటే.. చాలా సంతోషంగా ఉందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు అండగా నిలిచిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జనార్దన్ తెలియజేసారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని 21వ డివిజన్ నందు పర్యటించిన జనార్దన్ స్థానిక నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి వృద్ధులకు వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ 1న సెలవు కావడంతో ముందు రోజే పెన్షన్ల పంపిణీకి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, తెలియజేసారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఒంగోలు మేయర్ సుజాత కమీషనర్ వెంకటేశ్వరావు, ఒంగోలు నగర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిద్దలూరును ఆదర్శ నగర పంచాయతీగా తీర్చిదిద్దాలి

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిద్దలూరు పట్టణాన్ని ఆదర్శ నగర పంచాయతీగా తీర్చిదిద్దాలని ముఖ్యంగా పట్టణంలో పచ్చదనానికి శ్రీకారం చుట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం కావడంతో వీధుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎప్పటికప్పుడు వీధులను పరిశుభ్రం చేయాలని, పట్టణంలోని సగిలేరు వాగు పరివాహక ప్రాంత ప్రజల రక్షణకు రిటైనింగ్ వాల్ ను అతి త్వరలోనే పూర్తి చేస్తామని, అదే విధంగా రాచర్ల రైల్వే గేట్ వద్ద వాహనదారులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని గిద్దలూరు పట్టణంలో అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం అన్నీ విధాలుగా సహకారం అందిస్తుందని అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య కమిషనర్ డి. వెంకటదాసు మరియు పట్టణ కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్స్ నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కమిషనర్‌ను కలిసిన ఏఐటీయూసీ బృందం

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగర పాలక సంస్థ. నూతన కమిషనర్‌గా వచ్చిన కోడూరి వెంకటేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర సెక్రెటరీ శ్రీరామ్ శ్రీనివాసరావు కమిషనర్‌తో మాట్లాడుతూ నగరంలో కార్మికులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా ఒంగోలు నగరంలో పర్మినెంట్ మస్టర్ పాయింట్లు లేవని, ఇప్పటిదాకా సచివాలయంలోనూ బందుల దొడ్లలోనూ రకరకాల స్థలాల్లో మస్టర్లు వేస్తున్నారని, మౌలిక వసతులతో కూడిన మస్టర్ పాయింట్లు ఏర్పాటు చేయాలని కోరారు. కార్మికులకు ఈ ఎస్ ఐ నెల వేతనంలో కట్ అవుతున్నా నిరుపయోగంగా ఉన్నదని, వారికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,హెల్త్ కార్డులు వెంటనే అందరికీ ఇవ్వాలని, ఈపీఎఫ్ రికార్డులు సరిచేయాలన్నారు.పర్మినెంట్ కార్మికుల లాగా ఆప్కాస్ కార్మికులందరికీ చెప్పులు, యూనిఫారం, కొబ్బరి నూనె, సబ్బులు వంటివి ఇవ్వాలని. పర్మినెంట్ కార్మికులకు ఈ హెచ్ ఎస్ కార్డులు మంజూరు చేయాలన్నారు.కొబ్బరి నూనె, సబ్బులు కొన్ని సంవత్సరాలుగా ఇవ్వలేదని వెంటనే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కార్మికుల బట్టలు కుట్టుకూలి రూ.300 లు మాత్రమే ఇస్తున్నారని దానిని రూ.700 కి పెంచాలని, 2018,2019 సంవత్సరాల్లో మున్సిపల్ ప్రత్యేక పనుల నిమిత్తం తీసుకున్న కార్మికులను ప్రస్తుతం కోవిడ్ పేరుతో ఉన్న కార్మికులలో పనిచేసే ఏ కార్మికుని కూడా తొలగించరాదని, కోవిడ్ సమయంలో వారు ప్రాణాలు పణంగా పెట్టి పురసేవలు అందించారని, కమిషనర్ ని కోరారు. కమిషనర్ స్పందిస్తూ తమ పరిధిలోని సమస్యలు అన్నిటిని త్వరితగతిలో పరిష్కారం చేస్తానని అందుకు యూనియన్ సహకారం అవసరమని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్డి సర్దార్, పివిఆర్ చౌదరి, సీనియర్ నాయకులు ఉప్పుటూరు ప్రకాశరావు , నగర నాయకులు కందుల ఆదినారాయణ, కుర్నే పాటి బాలకృష్ణ, పాలేటి ఆంజనేయులు, కుమ్మరి సాల్మన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జోరువర్షంలో పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేయటం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంతోనే సాధ్యమైందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ప్రతీ నెల 1వ తేదీన పంపిణీ చేస్తున్న పెన్షన్లు ఆదివారం సెలవు దినం కావటంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించటంతో, శనివారం ఉదయం జోరు వానలోనూ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు గిద్దలూరు పట్టణంలోని 9వ వార్డులో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ డి. వెంకటదాసు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషా వలి, మరియు పట్టణ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడే ఒంగోలులో 'మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్'

విశాలాంధ్ర-ఒంగోలు : వాసవి క్లబ్స్ అంతర్జాతీయ సేవా సంస్థ వ్యవస్థాపకులు స్వర్గీయ కల్వకుంట్ల చంద్రసేన గుప్త జయంతి వారోత్సవాల్లో భాగంగా నేటి నుంచి 7వ తేదీ వరకు ఒంగోలు నగరంలోని వాసవి క్లబ్ ఒంగోలు,వాసవి క్లబ్ కే సి జి ఎఫ్ యూత్ సభ్యులు సంయుక్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆ కార్యక్రమాల్లో భాగంగా వాసవి క్లబ్స్ అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్ రవిచంద్రన్ ఆదేశానుసారం 1వ తేదీ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ని స్థానిక దక్షిణం బజార్లోని శ్రీ సంపత్ కుమార ఆర్యవైశ్య రామానుజ కూటము (పెద్ద రామానుజ కూటము) నందు నిర్వహిస్తున్నామని క్లబ్ అధ్యక్షులు నల్లమల్లి బదరి నారాయణ మరియు కూనల శ్రీనివాసరావులు తెలిపారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఏఆర్ దామోదర్ ని కలిసి పుష్పగుచ్ఛం అందించి బ్లడ్ డొనేషన్ క్యాంప్ కి ఆహ్వానించారు. బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఇంచార్జ్ బ్రహ్మానందం, ఒంగోలు క్లబ్ అధ్యక్షులు నల్లమల్లి బదరీ నారాయణ, కె.సి.జి.ఎఫ్ యూత్ క్లబ్ అధ్యక్షులు కూనల శ్రీనివాసరావు,రవిలు ఎస్పీని కలిశారు.

ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల పర్యటన

విశాలాంధ్ర-ఒంగోలు : భారీ వర్షాలు కారణంగా ఒంగోలు నగరంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ అకాల వర్షాలతో ఒంగోలు నగరంలో డ్రైనేజీలు ఉధృతంగా మారాయి. ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను కోరడం జరిగినది. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అధికారులను టీడీపీ నాయకులను ఆదేశించారు. ఈ మేరకు ఒంగోలు నగరంలో అవసరం మేరకు సహాయ చర్యలు కొనసాగుతున్నాయని ప్రజలకు తెలియజేసారు. కూటమి నాయకులతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ సిబ్బంది అప్రమత్తంగా ఉండి వరద బాధితులకు విస్తృతంగా సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఒంగోలు మేయర్ సుజాత, కమీషనర్ వెంకటేశ్వరావు, ఒంగోలు నగర టీడీపీ నాయకులు, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-పెద్దారవీడు : జోరు వానను సైతం లెక్కచేయకుండా పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి డోలా, టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం దేవరాజుగట్టులో గూడూరి ఎరిక్షన్ బాబుతో కలిసి మంత్రి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. జోరువానను సైతం లెక్కచేయకుండా ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెప్టెంబర్ 1 ఆదివారం కావడంతో అవ్వతాతలు, వికలాంగులు ఇబ్బంది పడకూడదనే ఒక రోజు ముందుగానే పింఛన్లు అందిస్తున్నాం. ఇచ్చిన హామీ ప్రకారం పింఛను 4 వేలు పెంచాం. రూ. 3 వేలు పించను ఇస్తానని జగన్ వృద్ధుల్ని మోసం చేశారు, 1000 పెంచడానికి జగన్ కి ఐదేళ్ళు పట్టింది. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఇంతకుముందు 3,000 రూపాయలు ఉన్న పెన్షన్ ని 4,000 రూపాయలకు పెంచడం, మూడు నెలల బకాయిలు కలిపి మొత్తం 7,000 రూపాయల పెన్షన్ జులై మాసంలోనే ఇవ్వడం జరిగిందన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున పెన్షన్లు ఇస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంతో, అభివృద్ధే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. గతంలో 200 రూపాయలు ఉన్న పెన్షన్ ను వెయ్యి రూపాయలకు పెంచామని, అనంతరం రూ. 2 వేల రూపాయలు చేశామన్నారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను అమలుచేస్తూ ఉద్యోగావకాశాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్నీ సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 91 వేల 534 మందికి ఈ రోజు 199 కోట్ల రూపాయలు పింఛన్ కింద ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. యర్రగొండపాలెం నియోజక వర్గంలో 36,581 మందికి 25 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు అందచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసి జగన్ జిల్లా ప్రజలను మోసం చేశారన్నారు.

మోసానికి జిల్లా ప్రజలు జగన్ కి తగిన బుద్ధి చెప్పారని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసేది మేమే, నీళ్లు ఇచ్చేది మేమేనని అన్నారు. వైసీపీ నేతలు దోచుకోవడం తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు. రాష్ట్రంలో త్వరలోనే సిసి రోడ్లు ప్రారంభించి 5 నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శ్రీశైలం ఘాట్ రోడ్ లోని చిన్నారుట్ల రోడ్డు సమీపంలో శనివారం చోటు చేసుకుంది. అందిన సమాచారం కొరకు ఓ వృద్ధురాలు (70) ఉంటుంది. నల్లమలలో గుర్తు తెలియని వృద్ధురాలి మృతి. యాచకురాలిగా భావిస్తున్న పోలీసులు..శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని చిన్నారుట్ల గూడానికి వెళ్లి అన్నం అడిగి పెట్టించుకున్న మహిళ. రాత్రి అక్కడే పడుకున్న మహిళ. ఉదయానికి మృతి చెంది ఉండటాన్ని బట్టి చలి తీవ్రతతో చనిపోయి ఉంటుందని భావిస్తున్న పోలీసులు. కాషాయం కలర్ పంచ కట్టుకోనీ ఉంది. శ్రీశైలం రోడ్డులోని చిన్నారుల వద్ద రోడ్డు సమీపంలో మృతి చెంది ఉంది. పూర్తి సమాచారం తెలియ రాలేదు. విషయం తెలుసుకున్న ఎర్రగొండపాలెం సిఐ ప్రభాకర్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి , పెద్దా ఆరవీడు ఎస్ఐ అనిల్ కుమార్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ గ్రామాన పింఛన్ల పండగ

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని హుస్సేన్ పురం తమ్మినేనిపల్లి, వెలిగండ్ల,జిల్లాపాలెం, గుడిపాటి పల్లి, ఇమ్మడి చెరువు, కంకణంపాడు, గ్రామాలలో ఒకరోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ క్రమంలో మరపగుంట్లలో టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటిరెడ్డి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి గుడిపాటిపల్లిలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి,సర్పంచ్ పూడి సురేష్ బాబు, జిల్లాపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, బల్లవరం, సర్పంచ్ కోటేశ్వరమ్మ ,వెలిగండ్లలో జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, రాళ్లపల్లిలో మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య టిడిపి అధికార ప్రతినిధి గంజి రాజశేఖర్ రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

దర్శిలో...

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణంలో తుఫాను ప్రభావంతో విస్తారంగా వర్షాలు పడుతున్నప్పటికీ అధికారులు ప్రజా ప్రతినిధులు పింఛన్లు పంపిణీ చేశారు. భారతీయ జనతా పార్టీ నాయకులు అధికారులతో కలిసి పింఛన్ల పంపిణీ చేపట్టారు. పెన్షన్ పంపిణీలో విఆర్ఓ గాలిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

రామచంద్రకోటలో...

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : తుఫాను వచ్చినా, వర్షం వచ్చినా చంద్రన్న ప్రభుత్వంలో పింఛన్ల పంపిణి ఆగదని ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు తెలిపారు. శనివారం మండలంలోని రామచంద్ర కోట గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రామచంద్రకోట గ్రామంలో ముందస్తు గా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఉదయం 7 గంటలకే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ సాయికుమార్,ఎంపీడీవో నాసర్ రెడ్డి, మండల టిడిపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున్ రెడ్డి, నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డ శేషాద్రి, చంటి, ఈదారా మల్లయ్య , నాయకులు,అధికారులు, పాల్గొన్నారు.

ముసురు వర్షం మెట్టకు జీవం

విశాలాంధ్ర-పీసీపల్లి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మండలంలో గత నుంచి రెండు రోజుల పాటు ముసురు వర్షం కురుస్తోంది. దీంతో మెట్ట పంటలకు ప్రాణం వచ్చింది. ఇటీవల కురిసిన మోస్తరు వర్షానికి కంది పత్తిపంటను విస్తారంగా సాగు చేశారు. అయితే, ఇప్పటి వరకు సరిగా వర్షాలు కురవకపోవడంతో పలుచోట్ల కంది పత్తి పంట ఎండుముఖం పట్టింది. వేలాది రూపాయలు అప్పులు తెచ్చి వేసిన పంట కళ్లముందే ఎండిపో తుండడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. మరో వారం పాటు వర్షాలు లేకుండా ఉంటే పంటపై పూర్తిగా ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి. అయితే ఇదే తరుణంలో రెండు రోజులుగా ముసురు వర్షం పడుతుండడంతో ఎండుతున్న పంటలకు ఊపిరి పోసినట్టయింది. ఎండుముఖం పట్టిన మొలకలు పచ్చదనాన్ని నింపుకున్నాయి. ఇప్పటికీ విత్తనాలు వేయని రైతులు దుక్కులు దున్ని విత్తనాలు విత్తేందుకు సిద్ధమవుతున్నారు.చిరు జల్లులు కురిసినా మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు చిత్తడిగా మారాయి. చలిగాలులు కూడా వీస్తుండడంతో జనం బయటకు రావడానికి ఇబ్బంది పడ్డారు. మండలంలో గురువారం అర్ధరాత్రి నుంచి ఎడతెగకుండా వర్షం పడుతుండంతో పొలాల్లోని నీళ్లు చేరాయి. కొన్ని పొలాల్లో నీళ్లు నిలిచి ఉండడంతో మొలక దశలో ఉన్న పంటలు దెబ్బ తింటాయేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో రోడ్లపై ఉన్న గుంతల్లోకి వర్షం నీరు చేరడంతో వాటిపై రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

రోడ్డు ప్రమాదంలో టీడీపీ నాయకుడు మృతి

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని నల్లగుంట్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు షేక్ బాషా(బుల్లెట్ బాషా) (38) గురువారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై కొమరోలు నుంచి స్వగ్రామైన నల్లగుంట్లకు వస్తున్న సమయంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయపడిన సంఘటన విదితమే. క్షతగాత్రునికి గిద్దలూరు వైద్యశాలలో ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం నంద్యాల తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాష మృతి చెందిన వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి,మండల టీడీపీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. భాష మృతి పార్టీకి తీరని లోటని ఆయన కుటుంబాన్ని పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం

ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ సెక్రటరీ, కళా విభూషణ్ డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో తెలియజేసిన విధంగా తమ మాట నిలబెట్టుకున్నారని, ఆర్యవైశ్యుల కుల దేవత వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే విధంగా నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో హిందూ దేవాలయాల గురించి చర్చిస్తూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మ ర్పణ దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలియజేయడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. అదే విధంగా ఆర్యవైశ్య కార్పొ రేషన్ ను తొందరలోనే ఏర్పాటు చేసి చైర్మన్, కమిటీని నియమించి ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు మంజూరు చేసి పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : నాగులుప్పలపాడులోని అభయాంజనేయస్వామి విగ్రహం విగ్రహ ప్రతిష్ఠ 12వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మారెళ్ల వెంకటశేషయ్య, మారెళ్ల కిరణ్, టీడీపీ నాయకులు కాకర్ల లక్ష్మీవరప్రసాద్, జనసేన నాయకులు ధనుష్, మారెళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అధిక వర్షాలతో రైతులు జాగ్రత్త తీసుకోవాలి

ఉద్యానవన శాఖ అధికారి ఆదిరెడ్డి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : అధిక వర్షాలతో రైతులు తగు జాగ్రత్త తీసుకోవాలని యర్రగొండపాలెం ఉద్యానవన శాఖ అధికారి పి. ఆదిరెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం నారుమడులలో ఉన్న మిరప, కూరగాయలు నారు కుళ్ళు తెగులు సోకే అవకాశం ఉంటుంది. కాబట్టి నారుమడుల మీద నీరు నిలవకుండా కాల్వల ద్వారా పొలం బయటికి పోయే విధంగా చేసుకొని కాపర్ ఆక్సీక్లోరైడ్, మాంకోజెబ్, రిడోమిల్ వంటి శిలీంధ్రనాశినులను నారు మీద పిచికారి చేయాలని తెలిపారు. ప్రస్తుతం కొత్తగా నాటిన బొప్పాయి, అరటి, మిరప, కూరగాయల పంటలలో ముందుగా పొలంలో నీరు నిలబడకుండా బయటకు పంపి వేరుకుళ్ళు తెగులు సోకకుండా నివారించుకోవాలని తెలిపారు. 19:19 10 గ్రాములు లీటరు నీటికి, సూక్ష్మ పోషకాల మిశ్రమం (ఫార్ములా – 6) 5 గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపి అన్ని పంటల మీద పిచికారి చేసుకోవాలని తెలిపారు.

లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– తహసీల్దార్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర – రేపల్లె : కృష్ణా నదికి వరద ఉధృతి నిలకడగా కొనసాగుతుందని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేపల్లె మండల తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పెనుమూడి, పల్లెపాలెం వద్ద వరద ఉధృతి పై సమీక్ష తహసీల్దార్ నిర్వహించారు . ఆయన సంబంధిత అధికారులతో కలిసి లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణానది పుష్కర్ ఘాటు వద్ద రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేశామని, ఎప్పటికప్పుడు వరదపై సమాచారం తెలుసుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరిస్తు న్నామన్నారు. వరద ఉధృతి విపరీతంగా ఉండటం పర్యాటకులు వరదను చూసేందుకు తండోప తండాలుగా తరలి వస్తున్నారని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి నట్లు ఆయన తెలిపారు. కృష్ణానదిలోకి బోట్లు ద్వారా ప్రజలు ఎవరు నదిలోనికి వెళ్ళరాదని సూచించారు. నిబంధ నలకు విరుద్ధంగా ఎవరైనా వెళితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కృష్ణానది కరకట్ట వెంట ఉన్న గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరద ఉధృతి నిలకడగానే ఉందని ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచిం చారు. మండల రెవెన్యూ అధికారి ఎం శ్రీనివాస రావు, ఎంపీడీవో శివ పార్వతి, ఈవోఆర్పిడి మల్లికార్జునరావు, రెవిన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, కృష్ణానది పరివాహక ప్రాంత అధికా రులు, పంచాయతీ కార్యదర్శి విజయవర్ధని, వీఆర్ఏలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై మెరుపు దాడి

– 25 మంది అరెస్ట్ – లక్ష నగదు స్వాధీనం

విశాలాంధ్ర – చెరుకుపల్లి : మండలంలో పేకాట కోడిపందెం చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. శుక్ర వారం రాత్రి 11 గంటల సమయంలో గుళ్లపల్లిలో ఓ ఇంట్లో పేకాట నిర్వహి స్తున్నారన్న సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో దాడులు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న 25 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 1,01,500 లక్షల నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కేసు నమోదు

విశాలాంధ్ర – బల్లికురవ : విద్యుత్ షాక్ తో మృతి చెందిన లక్ష్మణ్ మృతిపై లక్ష్మణ్ అన్న దినేష్ చౌకదర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై జివి చౌదరి తెలిపారు.శనివారం బల్లికు రవ నాలుగు రోడ్ల కూడలిలోని సమోసాల దుకాణాన్ని ఎస్ఐ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ లక్ష్మణ్ మృతిపై కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.వర్షాలు కురుస్తుండడంతో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి విద్యుత్ స్తంభాలకు,విద్యుత్తు తీగలకు దూరంగా ఉండాలన్నారు.

సెప్టెంబర్ 3న జాబ్ మేళా

విశాలాంధ్ర – రేపల్లె : రేపల్లె పట్టణంలోని ఇసుకపల్లి– బేతపూడి రోడ్డులో గల శారద ఐటిఐ కాలేజీ నందు సెప్టెంబర్ 3వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించ బడుతుందని కాలేజీ డైరెక్టర్ బడుగు వెంకట నారాయణ శనివారం తెలిపారు. ఈ జాబ్ మేళా నందు తడ శ్రీ సిటీ కి చెందిన కోల్గేట్ కంపెనీ, గుంటూరుకు చెందిన నియోక్రాఫ్ట్ మెడికల్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారు హాజరవుతారని తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిక్, డీజిల్ ఐటిఐలో ఉత్తీర్ణులైన వారు ఈ జాబ్ మేళాకు హాజరుకావాలన్నారు. భవిష్యత్తులో యువకులు ఉద్యోగాలు చేసుకోవడానికి ఈ జాబ్ మేళా ఎంతగానో ఉపయోగపడుతుందని డైరెక్టర్ నారాయణ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ జాబ్ మేళా ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆయన కోరారు.

పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య

విశాలాంధ్ర – వేటపాలెం : మండల పరిధిలోని చల్లారెడ్డి పాలెం గ్రామంలో చీరాల శాసనసభ్యులు కొండయ్య పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్య పెన్షన్లు వితంతు పెన్షన్లు ఒంటరి మహిళ వికలాంగులవి మొదలగు పెన్షన్లన్నీ కూడా సెప్టెంబర్ నెలలో సెప్టెంబర్ 1 ఆదివారం వచ్చిన పిదప ముఖ్య మంత్రి మర్యులు నారా చంద్రబాబునాయుడు ముందుగానే 31వ తారీకు ఆగస్టు నెలలోనే ఇవ్వమని ఆదేశించడం జరిగిందన్నారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెన్షన్ల పంపిణీ కార్యక్రమ ంలో పాల్గొని లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు గంటలకి ఈ భారీ వర్షంలో కూడా లబ్ధిదారులకు పెన్షన్లు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర – చీరాల రూరల్ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ ఈపురుపాలెం ఎస్సై ఎం వి శివకుమార్ అన్నారు. మండలం లోని వాడరేవు గ్రామంలో సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారులు వేటకోసం సముద్రం లోకి వెళ్లరాదన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పరామర్శించారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. తగు జాగ్రత్తలు తెలుపడంతో పాటు అత్యవసర సమయంలో పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర – చెరుకుపల్లి : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరి సాగు చేపట్టిన రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి బాలాజీ గంగాధర అన్నారు. శనివారం ఆయన మండలంలోని పలు పంట పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ వర్షం వల్ల పంటలకు ఎలాంటి నష్టం వాటిల్ల లేదని ఒకవేళ పొలంలో నీరు ఎక్కువగా చేరినట్లయితే కాలువ ద్వారా వాటిని బయటకు పంపించి వేయాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి దాసరి మాధవి గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

ఒక్కరోజు ముందే పెన్షన్ అందజేత

విశాలాంధ్ర – యద్దనపూడి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ఒకటో తారీకు ఒక రోజు ముందే అధికారులు పూర్తి చేశారు. వర్షం సైతం లెక్కచేయకుండా ఉదయం ఐదు గంటల నుంచి పంపిణీ కార్యక్ర మాన్ని అధికారులు, నాయకులు ప్రారంభిం చారు. సాయంత్రం 6 గంటలకు 95 శాతం పైగా పంపిణీ కార్యక్రమం పూర్తి అయినట్లు తెలిపారు. ఎంపీడీవో కృష్ణకుమారి, తెలుగుదేశం పార్టీ నాయ కులు రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్, వజ్జా సుబ్బరామయ్య, షేక్ బాజీ కొండల రాయుడు, అధికారులు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులు ప్రోటోకాల్ పాటించాలి

– చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

విశాలాంధ్ర – చీరాల రూరల్ : చీరాల మున్సిపాలిటీ అధికారులు ప్రోటో కాల్ పాటించాలని చీరాల మునిసిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. చీరాల మునిసిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఛైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాలలో అన్నా క్యాంటీన్ ప్రారంభించినప్పటికీ శిలాఫలకం ఏర్పాటు చేయలేదని, ఆగస్ట్ 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం రోజున మునిసిపల్ ఛైర్మన్ లేకుండానే జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారని కమిషనర్ ప్రోటోకాల్ పాటించాలని అన్నారు. చీరాలలో ఉన్న రాజకీయ ప్రశాంత వాతావరణంను చెడగొట్ట వద్దని హితవు పలికారు. ఈ సమావేశానికి ఎక్స్ అఫిషియో సభ్యునిగా హాజరైన చీరాల నియోజక వర్గ శాసన సభ్యులు ఎం ఎం కొండయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజున తనకు ఉన్న కార్యక్రమాల వలన జండా ఆవిష్కరణ చేసినట్లు తెలిపి, అన్నా క్యాంటీన్ వద్ద శిలాఫలకాన్ని ఏర్పాటు చేద్దామన్నారు. అందరం కలసి కట్టుగా చీరాల నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. మునిసిపాలిటీకి రావలసిన నిధుల గురించి చర్చించారు. ఎజెండా లోని అంశాలను స్వల్ప చర్చ అనంతరం ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పీతల మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన కోపనాతి నాగబాబు

విశాలాంధ్ర – రేపల్లె : ఆంధ్రప్రదేశ్ పీతల మార్కెటింగ్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులుగా రెండోసారి రేపల్లె ప్రాంతానికి చెందిన కోపనాతి నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అమలాపురంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏపీ పీతల మార్కెటింగ్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ పాత కార్యవర్గ సభ్యులను కొనసాగిస్తూ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని నాగబాబు తెలిపారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ రెండోసారి తనను అధ్యక్షులుగా ఎన్నుకోవడం పాత కమిటీ సభ్యులనే కొనసాగిస్తూ ఎన్నికలు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ధన్య వాదాలు తెలిపారు. గత ప్రభుత్వం సభ్యుల సంక్షేమా నికి అభివృద్ధికి ఎలాంటి తోడ్పాటు అందించలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆక్వా రంగం తీర ప్రాంతంలో అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని, అందుకు అనుగుణంగా సొసైటీ కార్యవర్గ సభ్యులందరూ ఐకమత్యంతో సమిష్టిగా సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను స్వయంగా కలిసి మార్కెటింగ్ కోపరేటివ్ సొసైటీ సమస్యలు, కోస్టల్ ప్రాంతంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధి ఎగుమతులు దిగుమతుల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి మార్కెటింగ్ కోపరేటివ్ సొసైటీ అభివృద్ధికి తాను కార్యవర్గ సభ్యులందరూ కృషి చేస్తానని తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులను మత్స్యకారులు అభినందించారు.

కంట్రోల్ రూం ఏర్పాట్లు

విశాలాంధ్ర-బాపట్ల : తుపాను హెచ్చరిక నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రకటించారు. వాతావరణ శాఖ హెచ్చరికలు, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నిరంతరం కొనసాగుతుందన్నారు. అత్యవసరమైన సహాయం కొరకు కంట్రోల్ రూమ్ 8712655881 ఏర్పాటు చేశామని తెలిపారు. కంట్రోల్ రూమ్‌లో నిరంతరం పనిచేసేలా ఉద్యోగులను నియమించామన్నారు. అత్యవసరమైన పరిస్థితులు ఎక్కడైనా ఏర్పడితే ప్రజలు గమనించి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. బాపట్ల, రేపల్లె, చీరాల ఆర్డీవో కార్యాలయాలలోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు.

ముగిసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శనివారం సాదాసీదాగా ఎటువంటి చర్చ లేకుండానే ముగిసింది. చైర్ పర్సన్ కట్టమంగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు 9 మంది హాజరు కావడంతో కోరం పూర్తయిందని సమావేశాన్ని ప్రారంభించారు. ఎజెండాలోని 16 అంశాలను చదివి ఎటువంటి చర్చ లేకుండానే కౌన్సి లర్లు ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, వైసీపీ కౌన్సిలర్లు, కమిషనర్ బిఆర్ శేషాద్రి, డి ఈ ఈ శివరామకృష్ణ, ఏఐ రోహిణి, ఇన్చార్జి మేనేజర్ రూపాంజలి, పారిశుద్ధ్య ఇన్చార్జి అధికారి సురేంద్ర కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు పొంగి పొర్లుతున్న పొనల కాలువ

- నిలిచిన రాకపోకలు,
- పరిశీలించిన ఎస్సై రవీంద్ర

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని నర్రావారిపాలెం తుమ్మలపల్లి మధ్య ఉన్న పొనల కాలువ గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల దాటికి పొంగి పొర్లుతుంది. దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వెళ్లలేక నీటిలో కొట్టుకుపోతామని భయపడుతున్నారు. నర్రావారిపాలెం, కట్టావారి, మరికట్టవ గ్రామాలకు చెందిన గ్రామ సచివాలయం తుమ్మలపల్లిలో ఉంది. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. పొన్నాల కాలువను కర్లపాలెం ఎస్సై రవీంద్ర తన సిబ్బందితోశనివారం పరిశీలించి పలు సూచనలు చేశారు.

తుఫాన్ హెచ్చరికలతో కంట్రోల్ రూమ్

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె డెల్టా తీరంలో తుపాను హెచ్చరిక నేపథ్యంలో రెవిన్యూ డివిజనల్ అధికారి హేలా షారోన్ రేపల్లె లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. వాతావరణ శాఖ హెచ్చరికలు, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నిరంతరం కొనసాగుతుందన్నారు. అత్యవసరమైన సహాయం కొరకు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08648-293795 కి సమాచారం ఇవ్వగలరన్నారని ఆమె తెలిపారు. కంట్రోల్ రూమ్ లో 24 గంటలు పనిచేసేలా ఉద్యోగులను నియమించామన్నారు. అత్యవసరమైన పరిస్థితులు ఎక్కడైనా సంభవించినచో ప్రజలు గమనించి సమాచారం ఇవ్వాలని ఆర్డీవో సూచించారు. అలాగే డివిజన్ లోని అన్ని తహశీల్దారు కార్యాలయాలలోనూ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామన్నారు.

ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

కనిగిరి మున్సిపాలిటీ చింతలపాలెం డోర్ నెంబర్ 2-60సీ నివాసముంటున్న **మేకల కొండల రాజు** S/O మేకల పెద్ద మాలకొండయ్యకు సంబంధించిన ఇంటి ఒరిజినల్ దస్తావేజులు **తేదీ 26-08-2024**న మా ఇంటి నుండి జిరాక్స్ తీయించుటకు ద్విచక్ర వాహనంపై సుగుణపతమ్మ ఆసుపత్రి సెంటర్ జిరాక్స్ తీయించుకోవడానికి తీసుకుని వెళ్తుండగా మార్గమధ్యమంలో కనిపించకుండా పోయినవి. కనిగిరి రిజిస్టర్ వారి కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన **ఒరిజినల్ డాక్యుమెంట్లు 25-09-1986**న రాచకుంట రామయ్య పేరున **దస్తావేజుల నెంబర్ 1208/1986. మరియు 03-03-2005**న రాచకుంట రామయ్య దగ్గర నుంచి నేను కొనుగోలు చేసిన **దస్తావేజుల నెంబర్ 2228/2005** ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. సదరు ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికితే క్రింది అడ్రస్‌కు తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

మేకల కొండల రాజు
S/O మేకల పెద్ద మాలకొండయ్య
డోర్ నెంబరు 2-60సి, చింతలపాలెం గ్రామం, కనిగిరి మున్సిపాలిటీ, కనిగిరి తాలూకా, ప్రకాశం జిల్లా
సెల్ : 9133993474

రేపల్లెలో లోతట్టు ప్రాంతాలు జలమయం

- ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు -
కాలువలను తలపిస్తున్న రోడ్లు

విశాలాంధ్ర - రేపల్లె : గత రెండు రోజులుగా తీర ప్రాంతంలో ఈదురుగాలితో కూడిన భారీ వర్షం పడటంతో రహదారులన్నీ జలమయమై భారీ వృక్షాలు సైతం నేల వాలాయి. రేపల్లె బస్టాండ్ రోడ్డులోని రైల్వే ఆవరణలో ఉన్న భారీ వృక్షం నేల వాలటంతో రైల్వే నరహరి ధ్వంసమై, ప్రధాన రహదారిపై పడింది. ఆ సమయంలో ప్రయాణికులు ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. పాత స్టేట్ బ్యాంకు రోడ్డు, బసవేశ్వర థియేటర్ రోడ్డు, శ్రీ కృష్ణ థియేటర్ రోడ్డు, పద్మావతి టాకీస్ రోడ్డు జలమయమయ్యాయి. జగనన్న కాలనీలో రహదారులు చుట్టూ మీరు నిలిచి బురద మయంగా ఉంది. వర్షానికి పట్టణంలో ప్రధాన రహదారులన్నీ వర్షపు నీరు పోయే మార్గం లేక రోడ్లపైనే నిలవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మునిసిపల్ అధికారులు ప్రతి సంవత్సరం డ్రైన్లలో వ్యర్థాలను తొలగిస్తున్నామంటూ లక్షలాది రూపాయిలు బిల్లులు చేసుకుంటున్నారే కానీ పూర్తిస్థాయి పూడికలు తీసిన దాఖలాలు లేవు. అటు అధికారులు, ఇటు పాలకులు డ్రైన్లలో పూడికలు తీసిన దాఖలాలు సరిగా లేకపోవడంతో రహదారులపై వర్షపు నీరు నిలుస్తూ నాయంటూ పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. వర్షం పడటంతో హడావిడిగా మున్సిపల్ సిబ్బంది ప్రధాన మురుగు కలవల్లో నామాత్రంగా పూడికలు ప్రారంభించారు. నూతన ప్రభుత్వంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ పట్టణంలో నెలకొన్న మౌలిక సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. రేపల్లె పట్టణంలో ఇప్పటివరకు 40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. రోడ్లు గుంతల మయంగా ఉండడంతో వర్షపు నీరు చేరి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మాగాని భూములు వరి సాగుకు సన్నద్ధమైన రైతులకు శనివారం కురిసిన భారీ వర్షానికి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎద పద్ధతిలో సాగుచేసిన వరికి ఈవర్షము ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు తెలిపారు. నేతాజీ నగర్, 18వ వార్డులోని జగనన్న కాలనీ గృహాల చుట్టూ వర్షపు నీరు నిలిచి గృహ యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైన్లు లన్ని పొంగి పొర్లుతున్నాయి, మురుగునీరు వర్షపు నీరు కలిసి రోడ్లపై ప్రవహిస్తూ ఉండటంతో అందులోని వ్యర్థ పదార్థాలు రోడ్లపై నిలిచి దుర్వాసన వెదజల్లుతున్నాయి అని ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు, పాలకులు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోకుండా కేవలంకార్యాలయాలకు పరిమితమయ్యారని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

భారీ వర్షంలోనూ పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : భారీ వర్షం రెండు రోజులుగా కురుస్తూ జన జీవనం స్తంభించిన ప్రస్తుత తరుణంలోనూ ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ యంత్రాంగం అందిస్తున్నది. ఈ కార్యక్రమంలో చీరాల నియోజక వర్గ శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య, యువనాయకుడు ఎం గౌరీ అమర్ నాథ్ లు పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ సెప్టెంబర్ నెల ఒకటవ తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే కూటమి ప్రభుత్వంలో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పింఛన్లను అందిస్తున్నామన్నారు. భారీ వర్షాలలోనూ ఇంటివద్దకే పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్ధిదారులకు పింఛన్లను, ఉద్యోగులకు జీతాలను ఒకటవ తేదీన అందిస్తున్నదన్నారు. విజన్ ఉన్న నాయకుడి కృషిని, ప్రజల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను ప్రజలు గమనించాలని కోరారు. 12 వ వార్డు, 23, 24 వ వార్డులు, నియోజక వర్గంలోని గ్రామాలలో నిర్వహిస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జన సేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధికారులు, పాల్గొన్నారు.

నీట మునిగిన కర్లపాలెం పశువైద్యశాల

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం పంచాయతీలో ఉన్న పశు వైద్యశాల గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి పూర్తిగా నీట మునిగింది. ఎప్పటి నుంచో శిథిలావస్థలో ఉన్న ఈ పశు వైద్యశాలకు నూతన భవనాన్ని నిర్మించాలనే ఆలోచన ఇంతవరకు నాయకులకు గానీ ఆ శాఖ వారికి గాని కలగకపోవడం చాలా విచారకరం. అంతే కాకుండా సిబ్బంది ఈ పశు వైద్యశాలలో ఉండి మూగజీవులకు వైద్యం చేయాలంటే వైద్య సిబ్బందికి కూడా హడలిపోతున్నారు. పశువైద్యశాల లోపలికి నీరు చేరి చాలా ప్రమాదకరంగా ఉంది. పరిసరాలు కూడా అపరిశుభ్రంగా ఉండటంతో సిబ్బంది పశువులకు వైద్యం చేయలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నూతన భవనాన్ని నిర్మించాలని మండల ప్రజానీకం కోరుతున్నారు లేదా తాత్కాలికంగా నైనా వేరొక భవనంలోనికి మార్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

భారీ వర్షాలతో డెల్టాలో వరి నాట్ల ముంపు

- రైతులకు అపార నష్టం

విశాలాంధ్ర - రేపల్లె : భారీ వర్షాల కారణంగా రేపల్లె డెల్టా తీరంలో రైతులకు అపార నష్టం కలిగింది. మండలంలోని లోతట్టు మాగాణి పొలాలు ఈ ప్రాంతాలన్నీ నీట మునిగాయి. రేపల్లె వెళ్లే మార్గంలో అచ్యుతాపురంలోని నాట్లు వేసిన పొలాలు నీట మునిగి చెరువుల తలపిస్తున్నాయి. ఈ వర్షం ఇంకా రెండు రోజులు కురిస్తే రైతులు వేసిన పంటలు అన్నీ మునిగి పోతాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పొలాల్లో ఎద పెట్టడం, వరి నారుమళ్లు పోయడం ప్రారంభించారు. శుక్రవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వల్ల ఎదపెట్టిన పొలాలలో నీరు నిలిచి ముంపుకు గురవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నారుమడుల్లో నిలిచిన నీరు వల్ల విత్తనాలు కుళ్ళిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటిని బయటకు పంపించి తాము వేసిన వరి నాట్లను, నారుమళ్ళను కాపాడుకునేందుకు రైతులు ప్రయత్నం చేస్తున్నారు. రేపల్లె ప్రాంతంలో అత్యధికంగా 40 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయింది. ఒక్క రేపల్లె మండలం లోని అత్యధికంగా వర్షపాతం నమోద యింది. ఆకుకూరలు, కూరగాయలు, తోటలలో కూడా వర్షపునీరు నిలిచింది. శనివారం ఉదయం నుంచి కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈదురు గాలులు, పెనుగాలులు తో కూడిన వర్షం సంభవించటంతో రేపల్లె లక్ష్మీ టాకీస్ సెంటర్లో రాజకీయ నాయ కుల ఫ్లెక్సీలు విరిగి రోడ్లపై పడ్డాయి.

అధిక వర్షంతో పంట పొలాలు నీట మునక

క్రాప సమీపంలో నీట మునిగిన వరి పంట

విశాలాంధ్ర,- కొల్లూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న అధిక వర్షాలతో కొల్లూరు మండలపరిధిలోని పంట పొలాలు వర్షపు నీటి ముంపు భారిన పడ్డాయి. మాగాణి ప్రాంతంలో సాగు చేసిన వరి పొలాలు నిండుగా నీరు నిలిచి ఉండటం, డ్రైనేజ్‌లు పొంగి పొర్లుతుండటంతో పంట పొలాల్లో నీరు నిలిచి వరి పైరు దెబ్బతింటుందన్న ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతుంది. అతివృష్టి, అనావృష్టి కారణంగా పంటలు దెబ్బతినడం కోలుకోలేని దెబ్బఅని రైతులు అభిప్రాయ పడుతున్నారు. మండలపరిధిలోని క్రాప, చినపులివర్రు, దోనేపూడి, కొల్లూరు ప్రాంతా లలో వరి పొలాలు వర్షపు నీటి ముంపులో చిక్కుకున్నాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడం కారణంగా రహదారులు జలమయమై జనజీవనం సైతం అస్తవ్యస్తమయ్యింది. రోడ్ల నిండుగా నీరు నిలవడంతో వాహనాలు పల్లపు ప్రాంతాలలోని గృహాలలోని వర్షపు నీరు చేరడంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. వర్షాల కారణంగా మండలపరిధిలోని లంక గ్రామాలలో సాగులో ఉన్న వాణిజ్య పంటలకు మేలు చేకూరనున్నట్లు రైతులు పేర్కొంటున్నారు.

ఎస్సీ కాలనీలో గృహంలోకి వెళ్లిన నీటిని తోడుకుంటున్న యువకుడు

రెవిన్యూ శాఖకు వనరుగా జేసీ సుబ్బారావు సేవలు

- జిల్లా కలెక్టర్ వెంకటమురళి
- ఉద్యోగ విరమణ పొందిన జేసీకి ఘన సన్మానం

విశాలాంధ్ర - బాపట్ల : రెవిన్యూ శాఖకు ఒక వనరుగా జిల్లా సంయుక్త కలెక్టర్ సుబ్బారావు పనిచేశారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ లో శనివారం జరిగింది. జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి, బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల, చీరాల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ, ఎం మాలకొండయ్యలు కలిసి జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, ఆయన సతీమణి పద్మలతలకు శాలువలు కప్పి పుష్పమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఉప కలెక్టర్లు ఆయనను ఘనంగా సత్కరించారు. బాపట్ల జిల్లాలో కలిసి పనిచేసిన మధురానుభూతులు పదిలంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. చెరగని చిరునవ్వుతో చురుకుగా పనిచేయడం జెసికి ఆభరణం లాంటిదన్నారు. 30 ఏళ్ల కుర్రాడిలా బాపట్ల జిల్లాలో జిల్లా సంయుక్త కలెక్టర్ గా పనిచేశారని అభినందించారు. అందరికీ సుపరిచితులుగా విధి నిర్వహణలో సమర్ధంగా పనిచేశారన్నారు. విధి నిర్వహణ, కుటుంబం, మరోవైపు బంధుమిత్రులతో సత్సంబంధాలు కలిగి ఉండటం శుభ పరిణామం అన్నారు. మంచి అధికారి లేకపోవడం బాధాకరమేనని, ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి అనివార్యమేనన్నారు. పనిచేసిన ప్రతి ప్రాంతంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారని, ఆయన భావి జీవితం సంతోషంగా ఉండాలని కోరారు. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ జెసి సుబ్బారావు విధి నిర్వహణలో ఉద్యోగులందరికీ స్ఫూర్తిగా నిలిచారని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ చెప్పారు. 37 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో రెవెన్యూ శాఖలో అనేక మైలురాళ్లను అధిగమించారన్నారు. 30 ఏళ్లుగా తనకున్న పరిచయాలను ఆయన మననం చేసుకున్నారు. చిరునవ్వుతో పలకరించడం, సమస్యలతో వచ్చిన వారికి పరిష్కారం మార్గం చూపడం ఆయన నైజం అన్నారు. విధులలో చివరి రోజున వృద్ధులకు పింఛన్ పంపిణీ చేసిన తదుపరి ఉద్యోగ విరమణ పొందడం అభినందనీయమన్నారు. బాపట్ల జిల్లాలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు అన్నారు. ఉద్యోగంలో ఉన్నంత వరకు అధికారులు, ప్రజాప్రతినిధులు అందించిన సేవలు, సహకారం ఎన్నటికీ మరువలేనిదన్నారు. చివరి ఊపిరి ఉన్నంతవరకు, నిబద్ధత, సత్సంబంధాలతో పనిచేయడమే లక్ష్యం అన్నారు. బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, డిప్యూటీ కలెక్టర్ల రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ధర్మచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వర నాయుడు, రెవెన్యూ అసోసియేషన్ అధికారులు, వివిధ జిల్లాల నుంచి డిప్యూటీ కలెక్టర్లు, కలెక్టరేట్ సిబ్బంది, పాల్గొన్నారు.

మండలంలో ఎడతెరిపి లేని వర్షం

విశాలాంధ్ర - నిజాంపట్నం : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో నిజాంపట్నం మండలంలో గత రెండు రోజులు నుంచి ఎడతెరిపి లేకుండా ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తూ ఉంది. ఈదురు గాలులతో కుండపోతగా కురుస్తున్న వర్షానికి జనజీవనం స్తంభించింది. ప్రధాన రహదారులు, గ్రామాల్లోని అంతర్గత రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమ యమయ్యాయి. వర్షం కారణంగా రహదారి పై ప్రయాణించేందుకు వాహనదారులు, ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురయ్యారు. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని అధికారులు సూచిస్తున్నారు.

నీట మునిగిన వరి పంట పొలాలు : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో రైతులు సాగు చేసిన వరి పంట పొలాలు నీట మునిగి చెరువులను తలపిస్తున్నాయి. తమ వరి పంట పొలాలు నీట మునగడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. దాదాపు నూరు శాతం వరకు పూర్తి చేసుకున్న వరి నాట్లుతో వర్షాలకు పంట పొలాలు దెబ్బతింటే మరో మారు సాగు చేయటానికి కూడా నారు దొరికే పరిస్థితి లేదని, ఇంత వరకు వేల రూపాయలు ఖర్చు చేశామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భారీ వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర -చెరుకుపల్లి : తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో గత రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు. ఆమె శనివారం మండల పరిధిలోని విఆర్వోలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు వర్షపునీరు కారణంగా పలు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని వారిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని అన్నారు. దీనిలో భాగంగా గుళ్ళపల్లి బూర్లమ్మ డొంకలో నివసిస్తున్న ప్రజలను కలిసి వారికి గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రానికి తరలించాల్సిందిగా ఆదేశించారు. అక్కడ పల్లపు ప్రాంతాలలో వర్షపు నీరు చేరి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసిన ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే మండలంలోని ప్రజలంతా అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని విద్యుత్ స్తంభాల వద్ద అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

క్రీడల్లో కాంస్య పతకాలు గెలుచుకున్న పైసల్ నియాజీ

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : క్రీడల్లో మండలంలోని ఛందోలు వాసులు తమ సత్తా చాటుతున్నారు. అటు ఎందరికో విద్యను అందిస్తూ, పేదలకు సేవ చేస్తున్న గన్ పంతులు ఆయన కుమారులు పలువురుకి ఆదర్శంగా నిలుస్తున్నారు. గన్ పంతులు పేరు నిలబెడుతూ ఆయన మనుమడు పైసల్ నియాజీ హైదరాబాద్ లో ని జి ఎఫ్ సి నందు జరిగిన 24 వ షూటింగ్ పోటీల్లో విజయ ఢంకా మోగించారు. 25 మీటర్ల పిస్టల్ విభాగంలో ప్రధమ బహుమతి,10 మీటర్ల విభాగంలో కాంస్య పతకాలు గెలుచుకుని ఔరా అనిపించారు. గెలుచుకున్న బహుమతులని శనివారం విజయవాడలో రెవెన్యూ ప్రత్యేక చీఫ్ సెక్రటరీ సిసోడియా చేతుల మీదుగా పైసల్ నియాజీ అందుకున్నారు. ఈ యువకుడు గతంలో కూడా23 వ షూటింగ్ పోటీల్లో బంగారు పతకం, రజిత పతకాలు కూడా సాధించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా యువకులు ఇలా క్రీడల్లో రాణించటం ఎంతో మంచి శుభ పరిణామం అని పలువురు రాజకీయ ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

- జిల్లా ప్రత్యేకాధికారి శేషగిరిబాబు

విశాలాంధ్ర - బాపట్ల : భారీ వర్షాల హెచ్చరి కతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి శేషగిరి బాబు చెప్పారు. బాపట్ల జిల్లాకు నియమి తులైన ప్రత్యేక అధికారి శేషగిరి బాబు శనివారం జిల్లాకు చేరుకున్నారు. రేపల్లెలో శనివారం ఆయన పర్యటించారు. అనంతరం అధికారులతో రేపల్లె ఆర్డిఓ కార్యాలయంలో సమావేశమయ్యారు. జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. బాపట్ల జిల్లాలో మందస్తు ఏర్పాట్లపై ప్రత్యేక అధికారికి కలెక్టర్ వివరించారు. కృష్ణ నది పరివాహక ప్రాంతాలలో వరదలు వస్తే భద్రత ఏర్పాట్లపై ఆరా తీశారు. ముందస్తు జాగ్రత్త చర్యలపై ప్రత్యేక అధికారి, కలెక్టర్ కలిసి అధికారులతో చర్చించారు. రేపల్లె ఆర్డీవో హేలా షారోన్, అనుబంధశాఖల అధికారులు, పాల్గొన్నారు.

ప్రజల ప్రశాంత జీవనానికే పల్లె నిద్ర

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ప్రజలు ప్రశంతాంగా జీవనం గడపాలన్నదే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు పల్లె నిద్ర కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేసి పోలీస్ సిబ్బందిని పల్లెల్లో ప్రజలతో మమేకం చేయటం జరిగిందని ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. అడిషనల్ ఎస్పి టి.పి. విఠలేశ్వర్ , ఏఆర్ డిఎస్పి ఎస్.చంద్రమోహన్, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ కే.గంగాధర్ రావులతో కలిసి బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంకటపాలెం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు.. స్థానిక ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారికి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి వాటి బారిన పడకుండా అప్రమత్తంగా వ్యవహరించవలసిన తీరును గురించి అవగాహన కల్పించారు. బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు పాండురంగాపురం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ గ్రామాల పరిధిలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకునేందుకు గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకొనిరావాలన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చెడు నడత కలిగిన వ్యక్తులు, కొత్త వ్యక్తుల యొక్క కదలికలను గురించిన సమాచారం పోలీస్ శాఖకు తెలియపరచాలన్నారు.

ప్రజలకు సాయం అందించడానికి పోలీస్ యంత్రాంగం సిద్ధం

- ఎస్పీ తుషార్‌డూడీ

విశాలాంధ్ర – బాపట్ల : జిల్లాలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపధ్యంలో పోలీస్ యంత్రాంగం సాయం అందించేందుకు సిద్ధంగా ఉందని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారిందని అర్ధరాత్రి విశాఖపట్నం – గోపాల్పూర్ మధ్య కళింగపట్నంకు దగ్గరలో తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ తెలపడంతో ఎస్పీ జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ బ్రిడ్జిలు, కల్వర్టుల పై వరద నీరు ప్రవహిస్తుంటే వాటిని దాటి వెళ్లే ప్రయత్నం చేయవద్దని ప్రజలను విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్న కాలువలు, వాగులు, నదుల పరిసర ప్రాంతాలలో, కల్వర్టుల పై వరద నీరు ప్రవహిస్తున్న ప్రదేశాలలో, లోతట్టు ప్రాంతాలలోని పరిస్థితుల గురించిన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించుకోవాలన్నారు. ఆ ప్రదేశాలలో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. వాగులు వంకలు పొంగి కల్వర్టుల పై నుండి ప్రమాద స్థాయిలో నీరు ప్రవహిస్తున్న యడల వాహన రాకపోకలు జరుగకుండా తగిన భద్రత ఏర్పాట్లు తీసుకోవాలన్నారు. ఇతర శాఖల ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఇబ్బందులు ఎదురైనపుడు వారికి సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా సంసిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలలో, వరద ముంపునకు గురవడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో నివాసం ఉండే ప్రజలు ప్రభుత్వం సూచించిన పునరావాసలలోకి వెళ్లాలన్నారు. వీలైనంతవరకు దూరప్రాంత ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. బ్రిడ్జిలు కల్వర్టులు వరద నీరు ప్రవహిస్తుంటే వాటిని దాటి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలన్నారు. ప్రజలు ప్రమాదాలకు గురికాకూడదనే ఉద్దేశంతో పోలీసులు సూచించే సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.ప్రజలు పోలీసుల తక్షణ సహాయం కొరకు డయల్ 100/112 (లేదా) స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు.

లోతట్టు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ పర్యటన

- వర్షం నీరు నిల్వకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు
- ఇబ్బందులుంటే సంప్రదించండి
- ప్రజలకు భరోసా ఇచ్చిన కమిషనర్ నిర్మల్‌కుమార్

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు కి బాపట్ల పట్టణంలోని పలు ప్రాంతాలను మున్సిపల్ కమీషనర్ వి.నిర్మల్ కమార్ పర్యటించారు. పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలోని ప్రజల సమస్య లను స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కమీషనర్ మాట్లాడుతూ తన పర్యటనలో భాగంగా లోతట్టు ప్రాంతాలైన రాజీవ్ గాంధీ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, ప్యాడిసన్ పేట, వైఎస్ఆర్ కాలనీలలో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. శారదాపురి కాలనీ, వెన్నలకంటి నగర్ ప్రతి వీధి తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వాళ్ళ ఇంటి ముందున్న మురుగునీటి సమస్యను కమిషనర్ నిర్మల్ కుమార్‌కి వివరించగా, వాళ్లకి ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికా రులు వెంటనే చర్యలు తీసుకోవాలని, శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలను సిద్ధం చేసి తమ వద్దకు తీసుకురావాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమ ంగా జరగాలన్నారు. ప్రజలు రోడ్డు మీద వ్యర్థాలు పడేయడం వల్ల కలిగే సమస్యల గురించి అవగాహన కల్పించారు. వీధుల్లో ఉన్న వ్యర్థాలు వెంటనే తీసి వేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు తెలుగుదేశం పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, పురపాలక సంఘం డీఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భారీ వర్షంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లో భాగంగా బాపట్ల పట్టణం 2వ వార్డు రామకృష్ణాపురంలో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం బాపట్ల మండలం ఈతేరు గ్రామంలో పెన్షన్లు పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలను కూడా లెక్క చేయకుండా పెన్షన్ పంపిణీ చేస్తున్నా ఉద్యో గులు అందరిని అభినంది ంచారు. జోరు వర్షంలో కూడా 31 వ తారీకు నే పెన్షన్ ఇచ్చే ఆలోచన ఎంతో గర్వంగా చెప్పుకునే విషయమని నరేంద్ర వర్మ అన్నారు. 31 వ తేదీని పెన్షన్ తీసుకుంటున్న వితంతు వులు, వృద్ధులు వికలాంగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్,ఆర్‌డిఓ రవీంద్ర , మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు, ఇన్ ఛార్జ్ ఎమ్మార్వో శ్రీదేవి, టిడిపి, భాజపా, జనసేన ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభాగ్యులకు భరోసా ఎన్టీఆర్ పింఛన్

- జోరువానలో జిల్లాలో పింఛన్ నగదు పంపిణీ
- కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర – బాపట్ల : నిరుపేదలైన అభాగ్యులను ఎన్టీఆర్ భరోసా పింఛన్‌తో ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం నగదు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి శనివారం బాపట్లలో లాంఛనంగా ప్రారం భించారు. ఉదయం 6 గంటలకు భీమావారి పాలానికి చేరుకుని జోరున కురుస్తున్న వర్షంలోనే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందించారు. నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. మారిశెట్టి శంకరరావుకు వృద్ధాప్య పింఛన్ నగదు అందించారు. జి నాగేశ్వరమ్మకు వృద్ధాప్య పింఛన్ ఇచ్చారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మీకు నెల మొదటి రోజే పింఛన్ నగదు ప్రభుత్వం అందిస్తుందని వారికి హామీ ఇచ్చి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జోరున వర్షం కురిసినప్పటికీ, విపత్తు వచ్చినా లబ్ధిదారులకు సకాలంలో పింఛన్ పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఒకటవ తేదీ ఆదివారం సెలవు దినం రావడంతో సచివాలయం ఉద్యోగులంతా ముందు రోజే నగదు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింద న్నారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ జిల్లా వ్యాప్తంగా సచివాలయాల సిబ్బంది పింఛన్ పంపిణీలో నిమగ్నమ య్యారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వర్షంలో సైతం పింఛన్ పంపిణీ సమర్థంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోకి పింఛన్ నగదు వేస్తే దివ్యాంగులు, వృద్ధులు ఇబ్బందులు పడతారని సీఎం గుర్తించి నేరుగా నగదు అందించాలని ఆదేశించినట్లు చెప్పారు. జోరున కురుస్తున్న వర్షంలో తెల్లవారుజామునే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ నగదు ఇస్తుంటే లబ్ధిదారులు ఎంతో సంతోషిస్తున్నారని తెలిపారు. జిల్లాలో రెండు లక్షల 31 వేల రెండు వందల మంది లబ్ధిదారులకు రూ.96.24 కోట్ల నగదు పంపిణీ చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమం సమర్థంగా కొనసాగు తుందని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి వై పిచ్చిరెడ్డి, బాపట్ల మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, బాపట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ జిట్టా ప్రమీలారాణి, జనసేన నాయకులు కారుమూరి ఆంజినేష్, బిజెపి నాయకులు మామిడి రమేష్, టిడిపి నాయకులు శీలం శ్రీనివాస రావు, స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సుదీర్ఘకాలం పోలీస్ శాఖకు సేవలు అభినందనీయం

- ఎస్పీ తుషార్‌డూడీ

విశాలాంధ్ర – బాపట్ల : సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు సేవలు అందించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి కొనియాడారు. శనివారం పదవి విరమణ పొందిన ఎ.ఎస్.ఐ పి.ఆనంద్ బాబు, సీనియర్ అసిస్టెంట్ ఇ.వి.ఎస్.ఎన్ కిషోర్‌లను జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబసభ్యుల సమక్షంలో ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఎ.ఎస్.ఐ పి. ఆనంద్ బాబు 1989వ సంవత్సరంలో పోలీస్ శాఖలోకి 35 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించారు. ఏఎస్‌ఐగా చీరాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేశారు. సీనియర్ అసిస్టెంట్ ఇ.వి.ఎస్.ఎన్ కిషోర్ 1993 వ సంవత్సరంలో ఏపీపీఎస్సీ గ్రూప్ 2బి ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో క్లార్క్‌గా సేవలను మొదలు పెట్టి గతంలో గుంటూరు జిల్లాలోని పలువురు ఎస్పీలు, గుంటూరు రేంజ్ ఐజి వద్ద సీసీగా విధులు నిర్వహించారు. బాపట్ల నూతన జిల్లాగా ఏర్పడినపుడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వహించినారు. నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వహించడంతో తన సర్వీస్ లో 12 సార్లు ఉత్తమ ఉద్యోగిగా, ఒకసారి డిజిపి క్యాష్ అవార్డును పొందారు. 32 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అన్ని ఉద్యోగాల్లో కల్లా పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించాలన్నారు. సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి పదవీవిరమణ పొందం అభినందనీయమన్నారు. సుదీర్ఘ కాలం పాటు సేవలందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ పొందినప్పటికీ జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి తెలపవచ్చునని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో వెల్ఫేయిర్ ఆర్.ఐ డి.శ్రీనివాసరెడ్డి , పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.